18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 18 జనవరి 2025 పేజీలు : 12

# రికార్డులు ఒక దగ్గర ... కబ్జా మరో దగ్గర ...

- ఏళ్లుగా భూ సమస్యలతో సతమతమవుతున్న సిద్దలూరు గ్రామస్తులు
- ఏళ్ల భూ సమస్యలకు పరిష్కారం చూపిన రెవెన్యూ అధికారులు
- కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లకు విన్నవించిన ఫలితం శూన్యం
- ఇదే అదునుగా భావించి అమాయకులను బెదిరించి రికార్డు కొనుక్కొని కబ్జాలకు వెళ్లి రైతులను ఇబ్బందులు పెడుతున్న అక్రమార్కులు
- కుదరకుంటే కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బందులు పెడుతున్న అక్రమార్కులు
- ఇప్పటికైనా తమ సమస్యలకు పరిష్కారం చూపాలంటున్న గ్రామస్తులు



జ్యోతి లింగం కుటుంబ సభ్యులు పొలం చూట్టు పెన్సింగ్ వేసుకున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి 17): వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్దులూర్(చింతలం) గ్రామంలో రెవెన్యూ నక్ష రికార్డులకు పొంతన లేదు.ఒక సర్వేనంబర్లో కొనసాగాల్సిన రైతులు మరో సర్వేనంబర్లో కొనసాగుతున్నారు. మిగతా 3లో

## రాష్ట్రంలోని ప్రతీ రైతుకు...
# రేవంత్ ప్రభుత్వం బాకీ పడ్డాడు

- ఎకరాకు రూ.17,500 చొప్పున ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలి
- కౌలు రైతులకు కూడా ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి
- తెలంగాణలోని ప్రతీ వర్గాన్ని రేవంత్, రాహుల్ మోసం చేయాలి
- వాళ్లిద్దరిపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి
- త్వరలోనే పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నిక
- జనవరి 21న నల్లగొండలో రైతు ధర్నా కార్యక్రమం
- ఆ తరువాత మిగతా జిల్లాలోనూ రైతు దీక్ష సభలు ఉంటాయి
- షాబాద్ రైతు దీక్షకు భారీగా తరలివచ్చిన అన్నదాతలు
- యువ నాయకుడు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం గ్రాండ్ సక్సెస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 17) : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాదికాలానికే అన్ని విధాల అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. మిగతా 2లో

# రోడ్డు నిర్మాణ పనుల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

- పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



కొడంగల్, జనవరి 17 (మేజర్ న్యూస్): రోడ్డు నిర్మాణ పనుల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్ అధికారులకు సూచించారు. మిగతా 3లో

## గుడిమల్కాపూర్ ఏఎంసీ
# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**చైర్మన్గా తలారి మల్లేష్, వైస్ చైర్మన్గా కావాలి చంద్రశేఖర్**



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 17) : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం శుక్రవారం నాడు అట్టహాసంగా జరిగింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. మిగతా 2లో



# ఓపెన్ జిమ్ మంజూరు, వాకింగ్ ట్రాక్ పార్క్ పనులు పూర్తియ్ త్వరలో ప్రారంభం



### మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 17): మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 28వ డివిజన్ గల శివ సాయి నగర్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ తోపాటు 2018వ సం..లో ఓపెన్ జిమ్ మంజూరు చేయడం జరిగింది. అలాగే మళ్ళీ కాలనీవాసుల ఉపయోగ అర్థం సబితా ఇంద్రారెడ్డి శివ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ లో వాకింగ్ ట్రాక్ పార్క్ 2024 వ సంవత్సరంలో భారత రాష్ట్ర సమితి హయాంలో మంజూరు చేశారు. వాకింగ్ ట్రాక్ పార్క్ పనులు పూర్తి అయ్యాయి కావున సబితా ఇంద్రారెడ్డి వాకింగ్ ట్రాక్ ప్రారంభోత్సవానికి ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు విచ్చేయుచున్నారని కాలనీవాసులు తెలిపారు. 28వ వార్డు ప్రజలు చుట్టుపక్కల కాలనీవాసులు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత రాష్ట్ర సమితి ఎం ఎం సి డిప్యూటి మేయరు తిగలవిక్ర మ రెడ్డి 28 వ కాలని అధ్యక్షుడు కోరారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07) : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా పరిమితి తో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. స్టేజీని పూలతో అందంగా అలకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టరేట్ ను,



పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాచకొండ పోలీస్ అధికారికి సూచించారు. విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావును ఆదేశించారు. కలెక్టరేట్ లోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతీ రైతుకు... రేవంత్ ప్రభుత్వం బాకీ పడ్డాడు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 17) : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాదికాలానికే అన్ని విధాల అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఆ పార్టీ అభయహస్తం తెలంగాణ ప్రజల పాలిట భస్మాసుర హస్తంలా మారిందన్నారు కేటీఆర్ మండి పడ్డారు. ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ కూడా సరిగా అమలు చేయలేకపోయిన రేవంత్ తన ప్రభుత్వం అన్నీ పూర్తి చేసిందని ఢిల్లీలో రేవంత్ గప్పాలు కొడుతున్నారని విమర్శించారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బిర్యాని పెడ్తా అన్నట్టుగా, తెలంగాణలో ఒక్క హామిని కూడా అమలుచేయకుండానే ఢిల్లీలో అమలు చేయించే గ్యారంటీ తనదే అని చెప్పుకోవడం తాను విన్న పెద్ద జోక్ అన్నారు. చేవేళ్ల నియోజకవర్గం షాబాద్ లో శుక్రవారం నాడు ఆ మండల మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్షలో పాల్గొన్న కేటీఆర్... ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఎకరాకు 17500 రూపాయలు బాకీ పడిందన్నారు. తెలంగాణలోని ప్రతీ ఒక్కర్ని మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మీద ప్రజలు చీటింగ్ కేసులు పెట్టాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్దపు హామీలని నమ్మి ఓట్లేసిన ప్రజలు ఇప్పుడు రేవంత్ రెడ్డిని ఇష్టంవచ్చినట్టు తిడుతున్నరని చెప్పారు. తాను ముఖ్యమంత్రి కాగానే 2 లక్షల రుణమాఫీ ఫైల్ మీద సంతకం పెడ్తా అన్న రేవంత్ రెడ్డి, తన సొంతూరు కొండారెడ్డి పల్లెలో అయినా, కొడంగల్ నియోజకవర్గంలో అయినా వందకు వంద శాతం రుణమాఫీ అయినట్టు నిరూపిస్తే తనతో పాటు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో ఛాలెంజ్ చేస్తే రేవంత్ రెడ్డి సప్పుడు చేయలేదన్నారు కేటీఆర్.


కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాట్లప్పుడు పైసలు పడితే, ఇప్పుడు ఓట్లప్పుడు మాత్రమే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైసలు ఇస్తుందన్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికలప్పుడు రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్న కేటీఆర్, ఆ తరువాత నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. రైతుబంధు పది వేలు కాదు పదిహేను వేలు ఇస్తానని ఎన్నికల ప్రచారంలో హామి ఇచ్చిన రేవంత్ రెడ్డి, జనవరి 26 నుంచి 12 వేల రూపాయలు కాకుండా రైతుబంధు కింద 15 వేలు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంతేకాదు 22 లక్షల మంది కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇవ్వకుంటే వదిలిపెట్టే ప్రస్తకే లేదన్నారు. దాంతో పాటు వానకాలం నాటికి వేయాల్సిన రైతుబంధు పైసల్ని కూడా ప్రభుత్వం రైతులకు ఇవ్వాలన్నారు.అధికారంలోకి రాకముందు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ పని చేయాలన్నారు కేటీఆర్. రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఎకరానికి 17500 రూపాయలను రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని చెప్పారు.

రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టుకొని 17,500 రూపాయలు అడగాలని రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. అన్న వస్త్రం కోసం పోతే ఉన్నవస్త్రం పోతుందన్న కేసీఆర్ గారి మాటలు ఇవాళ నిజం అయ్యాయన్న కేటీఆర్, కాంగ్రెస్ అబద్దపు హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. రాష్ట్రంలోని కోటి 60 లక్షల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి నెలకు 2000 చొప్పున ఒక సంవత్సరంలో 30 వేల రూపాయలు బాకీ ఉన్నడని కేసీఆర్ అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు ముందుగా తమ 30 వేల రూపాయలు బాకీ తీర్చాలని ఆడబిడ్డలు అడగాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో దాదాపు 5 లక్షల పెళ్లిల్లు అయినయన్న కేటీఆర్, ఆ ఆడబిడ్డలకు ఇవ్వడానికి రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకడం లేదా అని ప్రశ్నించారు. పెళ్లిళ్లు చేసుకున్న ఆ ఐదు లక్షల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి తులం బంగారం అంటే దాదాపు 70 వేల రూపాయలు బాకీ ఉన్నడని చెప్పారు.

రైతు భరోసా ఇవ్వనందుకు, రుణమాఫీ అని మోసం చేసినందుకు, 2500 అని ఆడబిడ్డలను మోసం చేసినందుకు, ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు, భూములు ఇవ్వమన్న పాపానికి అన్యాయంగా లగచర్ల రైతులను జైల్లో వేసినందుకు, హీర్యా నాయక్ అనే రైతుకు గుండెపోటు వస్తే బేడీలు వేసి హాస్పటల్ తీసుకపోయినందుకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకునేవరకు బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్న కేటీఆర్, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీపును తెలంగాణ ప్రజలు చింతపండు చేస్తరని కేటీఆర్ చెప్పారు. చేవెళ్లలో త్వరలో ఉప ఎన్నిక వస్తుందన్న కేటీఆర్, పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ త్వరలో ఎన్నికలు జరుగుతాయన్నారు. షాబాద్ రైతు దీక్ష ఆరంభం మాత్రమే అన్న కేటీఆర్, 21 తారీకు నాడు నల్లగొండలో రైతు ధర్నా ఆ తర్వాత అన్ని జిల్లాల్లోనూ రైతు దీక్షలు జరుపుతామన్నారు. ఎన్ని కేసులు పెట్టినా జైలుకు పంపిన రైతుల పక్షాన కొట్లాడుతూనే ఉంటామని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులు రైతు దీక్షను బ్రహ్మాండంగా జరిపినందుకు స్థానికి బీఆర్ఎస్ నాయకులను కేటీఆర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి ముఠా గోపాల్, ఎమ్మెల్సిలు నవీన్ కుమార్ రెడ్డి,షంబిపూర్ రాజు, మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ ఆలి,మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్,డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరిగి మాజీ ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు,సహకార సంఘం అధ్యక్షుడు శివ కుమార్,రామ్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,దేశమల్ల ఆంజనేయులు,మాజీ సర్పంచ్ లు వెంకట్ యాదవ్, జడల రాజేందర్ గౌడ్,కేతన రమేష్,కుమ్మరి దర్శన్,చొక్కంపేట రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

### గుడిమల్కాపూర్ ఏఎంసీ

# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మొదటిపేజీ తరువాయి...

మార్కెట్ కమిటీ చైర్మెన్ గా తలారి మల్లేష్ ముదిరాజ్, వైస్ ఛైర్మెన్ గా కావలి చంద్రశేఖర్ తోపాటు డైరెక్టర్లు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంద్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గ సభ్యులందరూ రైతులందరికీ అందుబాటులో ఉంటూ అనుకూలమైన విధానాలను అవలంబిస్తూ రైతులకు సౌకర్యాల కల్పనలో చేదోడు వాదోడుగా ఉంటూ మార్కెట్ విధి విధానాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలను రైతు భరోసా వంటి కార్యక్రమాలను రైతులకు చేరవేసేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మార్కెట్కు వచ్చే రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో పాలకవర్గం చొరవ చూపాలని స్పీకర్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగు చేస్తున్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 17) : రైతులు సాగు చేసుకుంటున్న భూము లకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతుందని అబ్దుల్లా పూర్మెట్ మండలం తహసిల్దార్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలం పరిధిలోని మునగనూరు,చిన్న రావిర్యాల తదితర ప్రాంతాలలో ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుజాత తో కలిసి ఆయన పరిశీలించారు.రెవెన్యూ సిబ్బందితో కలిసి వ్యవసాయేతర భూములను, సాగు చేయని భూముల వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ లేఅవుట్లు చేసిన భూములను, సాగు చేయని భూములను రైతు భరోసా పథకం నుంచి తొలగించడం జరుగుతుందన్నారు.మండల పరిధిలోని గ్రామాలలో టీం సభ్యులుగా ఏర్పడి సాగు చేయని భూమి వివరాలను సేకరించడం జరుగుతుందని, వ్యవసాయేతర భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహమ్మద్ నిజాముద్దీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ఎంపికకు ఈనెల 21, 22 తేదీలలో గ్రామసభలు

### - ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 17): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఈనెల 21, 22 తేదీలలో ఆమనగల్లు మండ లంలోని అన్ని గ్రామ పంచా యతీలలో గ్రామసభలు నిర్వ హించనున్నట్లు ఎంపీ డీవో కుసుమ మాధురి తెలిపారు. ఆయా తేదిలలో నిర్వహించే గ్రామసభలకు దరకాస్తు చేసుకున్నవారితో పాటు సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి గ్రామసభకు హాజరుకావాలని ఆమె కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో గ్రామసభల వివరాలు వెల్లడిస్తూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21న మండలంలోని ఆకుతోటపల్లి, చెన్నంపల్లి, చింతలపల్లి, కోనాపూర్, కొత్తకుంట తండా, మేడిగడ్డతండా లలో, 22న మంగళపల్లి, పోలెపల్లి, రామ్ నుంతల, సీతారాంనగర్ తాండ, శంకర్కొండ తండా, సింగంపల్లి గ్రామాలలో ఉదయం 10 గంటలకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వివరించారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేందుకు ప్రచారం నిర్వహించాలని గ్రామ కార్యదర్శులను ఆమె ఆదేశించారు.

# రికార్డులు ఒక దగ్గర.. కబ్జా మరో దగ్గర....

మొదటిపేజీ తరువాయి...



ప్రాథమిక సమాచారం మేరకు చాలా సర్వే నంబర్లలో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది. ఏ సర్వేనంబర్‌లో పట్టా ఉండి ఏ పొలంలో నైతే కబ్జాలో ఉన్నారో అదే పొలం తమదని భావించి మూడు, నాలుగు తరాలుగా కబ్జాలో ఉండి సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నారు.రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వేనంబర్ 271 లో ఐదు మంది పట్టా కల్గి ఉండగా నక్షా రికార్డు ప్రకారం చూస్తే ప్రభుత్వ దవాఖాన గడ్డ వెనుక వైపు మార్గం నుండి చిట్టిగిద్ద దిక్కు పొలాలకు వెళ్లే మార్గంలో మరో సర్వేనంబర్‌లో కబ్జాలో ఉండి కొనసాగుతుండేవారు. అదేవిధంగా సర్వేనంబర్ 277పట్టాదారు నక్షా రికార్డు ప్రకారం 271లో కబ్జాలో ఉండి కొనసాగు తుండేవారు. సర్వేనంబర్ 279 పట్టాదారు నక్షా రికార్డు ప్రకారం 277 లో కబ్జాలో ఉండి ప్రస్తుతం అనుభవిస్తున్నారు. సర్వే నం. 299 పట్టాదారు నక్షా రికార్డుప్రకారం 285 లో కొనసాగుతున్నారు. సర్వే నం.285 పట్టాదారు 279 లో సర్వేనంబర్ 280 పట్టాదారు మరో సర్వేనంబర్ లో కొనసాగుతున్నారు.ఈ విధంగా చాల సర్వే నంబర్ లు ఉన్నట్లు సమాచారం.ఈ విధంగా రికార్డుల్లో లోపాలు ఉన్నట్లు రైతులకు అప్పట్లో తెలియదు.అయితే బంటు సత్తయ్య గ్రామ కావలికారు (ప్రస్తుతం గత ప్రభుత్వం వీఆర్ఎలకు ప్రమోషన్లు ఇవ్వడంతో ఒక పాఠశాలలో అటెండర్ విధులు చేస్తున్నట్లు సమాచారం ) రికార్డుల్లో నక్షా ప్రకారం ఒక సర్వేనంబర్ లో కొనసాగాల్సిన రైతులు మరో సర్వేనంబరులో కబ్జాలో ఉన్నారని రికార్డులోని లోపాలను గుర్తించిన బంటు సత్తయ్య ఆ రైతుల పొలాలను ఏలాగైనా కాజేయాలని కన్నేయడంతో తరతరాలనుండి కబ్జాలో ఉండి సాగుచేసుకుంటున్న రైతుల్లో ఒక్కొక్కరిని లక్ష్యంగా చేసుకొని వారి నుండి ఎదో విధంగా ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తుండడంతో తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి.రైతులు తమ పొలాలను ఏ విధంగా కాపాడుకోవాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి ఎంజాయ్ మెంట్ సర్వేచేసి (మొఖామైన నిర్వహించి) మా భూములను కాపాడాలని రైతులు వేడుకొంటున్నారు.వికారాబాద్ మండలం సిద్దులూర్ (చించలం)లో జంగం నాగమణి రెవెన్యూ రికార్డుకు సర్వేనంబర్ 279 లో పట్టాదారు హద్దులు; పడమర: బచ్చంగారి సోమిరెడ్డి తండ్రి అనంత రెడ్డి,దక్షిణం: శెట్టి మల్లిఖార్జున్ తండ్రి ఈశ్వరప్ప (ప్రస్తుతం సరిగల్లరాజు) ఉత్తరం:పోచన్నోళ్ళ కళావతి భర్త లక్ష్మయ్య, తూర్పు: రోడ్డు,పొలం పేరుకూడా సిద్దుల గడ్డ అని పిలుస్తారు.ఈ హద్దులలో నక్ష రికార్డు ప్రకారం చూస్తే సర్వేనంబర్ 277 అవుతుంది అంటే జంగం నాగమణి సర్వేనంబర్ రెవెన్యూ రికార్డుకు 279 కాగా నక్ష ప్రకారం చూస్తే 277లో తరతరాలుగా కబ్జాలో ఉండి కాస్తులో కొనసాగుతున్నారు. కాగా నాలుగేళ్ల కిందట నాగమణి మృతి చెందగా తల్లి పేరిట ఉన్న పొలాన్ని ఆమే కుమారులు బస్వలింగం, సిద్ధలింగస్వామి, జ్యోతిలింగం తమ పేరిట విరాసత్ పట్టా చేసుకొని అనుభవిస్తున్నారు. ప్రస్తుతం పొలంలో మంచి జనుము పంట సాగు చేస్తున్నారు. వారి పెద్దమనుషుల సమాధులు అదే పొలంలో ఉన్నాయి. వారి అమ్మ నాగమణి చనిపోగా అదే పోలములో సమాధి చేసి సమాధిని నిర్మించినారు.కబ్జాదారుల నుండి పొలాన్ని కాపాడుకోవడానికి పొలం చుట్టూ కడీలు పాతి ఇనుప కంచెతో పొలం చుట్టూ ఫెన్సింగ్ చేసుకున్నారు.వివరాల్లోకి వెళ్ళితే :సిద్దులూర్ (చించలం) గ్రామంలో రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వేనంబర్ 271 లో ఐదు మంది ఉండగా నక్ష రికార్డు ప్రకారం చూస్తే ప్రభుత్వ దవాఖాన గడ్డ కింది వైపు మార్గం గుండా చిట్టి గిద్ద దిక్కు పొలాలకు వెళ్లే మార్గం లో ఉన్న మరో సర్వేనంబర్ లో కబ్జాలో ఉండి అనుభవిస్తుం డేవారు. కావలి బందయ్య రెవెన్యూ రికార్డుకు సర్వేనంబర్ 277 పడమర: ఎర్ర చంద్రయ్య ,దక్షిణం: పోచన్నోల కళావతి, ఉత్తరం:రోడ్డు, తూర్పు:ఇండ్లు దక్షిణం దిక్కు ఉన్న రెండు మూలలలో ఒక మూలకు భవానిమాత గుడి,గ్రామ త్రాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ మరో మూలకు పీర్ల ధర్గా (బందేనవాదులు అని కూడా పిలుస్తారు) బందెనవాదులు పేరు మీదనే బందయ్య అని వారి తల్లిదండ్రి పేరు పెట్టారట పొలంను కూడా పీర్ల కాడిగుడ్డం అని పిలుస్తారు. పహాణి రికార్డుకు కూడ పీర్ల కాడిగుడ్డం అని ఉంది పై హద్దులలో ఉన్న పొలంలో బందయ్య తరతరాలుగా కబ్జాలో ఉండి అనుభవిస్తుండేవాడు. కాగా పై తెల్పిన హద్దులు గుర్తులలో నక్ష రికార్డు ప్రకారం చూస్తే సర్వేనంబర్ 271 అవుతుంది అంటే బందయ్య సర్వేనంబర్ 277 కాగా కబ్జాలో 271లో ఉండేవాడు.ఈ విధంగా ఒక సర్వేనంబర్ లో పట్టా మరో సర్వేనంబర్ లో కబ్జాలో ఉన్నట్లు అప్పట్లో వాళ్ళ కు తెలియదు. కావున సర్వేనంబర్ 271 లో ఐదు మందిలో ఒకరైన కావలి నాగయ్య సర్వే నం 271 తో పాటు 322 లో ని భూమిని దవాఖాన గడ్డ వైపు ఏదైతే వాస్తవంగా మరో సర్వేనంబర్‌లో కబ్జాలో ఉన్నాడో అక్కడి పొలం హద్దులు చూపుతూ డాక్యుమెంట్ నం:1268/2008, తేదీ: 05-03-2008 న కావేరి శంకరయ్యకు అమ్మినాడు. అయితే ఇదే సర్వేనంబర్ 271 లో ఐదు మందిలో ఒకరైన కావలి ఆనందం 0.24 గుంటల పొలంను బంటు సత్తయ్య కొనుగోలు చేశాడు. రిజిస్ట్రేషన్ సమయంలో కావలి ఆనందం దవాఖాన గడ్డ వైపు ఏ పొలంలో కబ్జాలో ఉన్నాడో అక్కడి పొలం హద్దులు రాయకుండా బందయ్య కబ్జాలో ఉన్న పొలం హద్దులు పేర్కొంటూ డాక్యుమెంట్ నం:116/2009, తేది:12-01-2009 న రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. (బందయ్య భవానీమాత గుడి వద్ద కబ్జాలో ఉన్న పొలంకు ఐదు మంది దవాఖాన గడ్డవైపు మరో సర్వే నంబర్ లో కబ్జాలో ఉన్న పొలంకు సుమారు రెండు కిలో మీటర్ల దూరం ఉంటుంది) రెవెన్యూ రికార్డుకు తన పేరా అమలు చేసుకొని సుమారు రెండున్నర సంత్సరాలు ఆగి బందయ్య కబ్జాలో ఉన్న పొలంలోకి దౌర్జన్యంగా కబ్జా చేయడానికి వెళ్లగా అప్పట్లో బందయ్య అడ్డుకున్నాడు. గ్రామప్రజలు కూడా కావలి ఆనందం వద్ద పొలం కొని బందయ్య కబ్జాలో ఉన్న పొలంలోకి ఎలా వస్తావని నిలదీశారు. అప్పట్లో బందయ్య నా పొలంలోకి దౌర్జన్యంగా వస్తున్నాడని ప్రజాదర్బార్ లో తేది 27-06-2011 న బంటు సత్తయ్య పై పిర్యాదు చేశాడు. దీంతో సత్తయ్య బందయ్య పై కోర్టులో కేసువేసినాడు (ఓఎస్/77/2011) వేసిన కేసు సుమారు ఐదు సంవత్సరాలుగా కొనసాగుతుండగానే బందయ్య సత్తయ్య ఇద్దరు కలిసిపోయి బందయ్య యొక్క సర్వేనంబర్ 277 ను బంటు సత్తయ్య డాక్యుమెంట్ నం:2279/2016,తేది 11-04-2016 న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ సమయంలో బందయ్య కబ్జాలో ఉన్న పొలం హద్దులు చూపకుండ జంగం నాగమణి కబ్జాలో ఉన్న పొలం హద్దులు పేర్కొన్నాడు. ఇక బందయ్య అమ్ముకోవడంతో తాను వాస్తవంగా భవానీమాత గుడి వద్ద కబ్జాలో ఉన్న పొలంను బంటు సత్తయ్య కు వదిలేశాడు. బందయ్య వదిలేసిన మొత్తం పొలమును బంటు సత్తయ్య తీసుకోకుండా 271 లో అనందం వద్ద కొనుగోలు చేసిన 0.24 గుంటల వరకు కబ్జా తీసుకొని ఇంకా 271 లో రికార్డు కల్గి ఉండి దవాఖాన గడ్డ వైపు మరో నంబర్ లో కొనసాగుతున్న వారిని పిలిచి వారికి కబ్జా ఇచ్చాడు.ఆ తర్వాత బందయ్య పై కోర్టులో వేసిన కేసును తేది 11-10-2017 న వాపస్ తీసుకొన్నాడు.కబ్జా తీసుకున్నవారిలో కొందరు ఇతరులకు అమ్మగా కొన్నవారు ఇండ్లు కూడా నిర్మించినట్లు సమాచారం.

ఇక బందయ్య పొలం కొనేటప్పుడు జంగం నాగమణి కబ్జాలో ఉన్న పొలం హద్దులు పేర్కొన్నాడు. కాబట్టి నాగమణి పొలమును కబ్జాచేయడానికి రెండు సంవత్సరాలు ఆగి ఒక్కరినే పోతే లేనిపోని సమస్యలు వస్తాయని భావించి వేరే గ్రామానికి చెందిన రియల్ బ్రోకర్లు సరిగె నరేష్ , నట్టల రమేష్(సత్తయ్య బంధువు) తలారి రాఘవేందర్ లకు ఆవే హద్దులు పేర్కొంటు డాక్యుమెంట్ నం:1990/2018, తేది 13-03-2018 న రిజిస్ట్రేషన్ చేసినాడు ఆ ముగ్గురికి రెవెన్యూ రికార్డుకు అమలు చేసి మరో సంవత్సరం పాటు ఆగి బంటు సత్తయ్య మరియు ఆ ముగ్గురు ఆ ముగ్గురికి మద్దతుదారుడైన గ్రామం పొద్దుటూరు మండలం శంకర్ పల్లికి చెందిన గతంలో ఒక రాజకీయ పార్టీ నేతల




జ్యోతి లింగం కుటుంబ సభ్యులు సాగు చేస్తున్న భూమి.

అండదండలు ఉన్న ఏనుగు నరసింహ్మారెడ్డి (మాజీ సర్పంచ్) కుమారుడు ఏనుగు నరేందర్ రెడ్డి (లిటిగేషన్ ఉన్న ప్లాట్లు భూములే లక్ష్యంగా చాల మందిని బెదిరించి అక్రమంగా కోట్లు సంపాదించినట్లు సమాచారం) మరో 30 మంది వరకు మనుషలను వెంట బెట్టుకొని బెదిరింపులకు గురిచేస్తూ దౌర్జన్యంగా పొలమును ఆక్రమించే ప్రయత్నం చేయగా అప్పట్లో నాగమణి తేదీ 12-06-2019 న పోలీసులకు ఫిర్యాదుచేయడంతో పొలిసు వారు వారికి జంగం నాగమణి కబ్జాలో ఉన్న పొలంలోకి వెళ్ళకండి అని వార్నింగ్ ఇచ్చారు ఏదైనా ఉంటే కోర్టుకు వెళ్ళమని వారికి చెప్పారు.అంతేగాకుండా జంగం నాగమణి అప్పట్లో నా పొలం లోకి దౌర్జన్యంగా వస్తున్నారంటూ తేదీ 17-06-2019 న అప్పటి జిల్లా కలెక్టర్ గారికి పిర్యాదు చేయగా నివేదిక అందచేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన తహసీల్దార్ కలెక్టర్ గారికి నివేదిక పంపినారు దీంతో ఆ ముగ్గురు జంగం నాగమణి మరియు ఆమే కుమారుల పై కోర్టులో కేసు వేసినారు (కేసు నం ఓఎస్:123/2019) తేదీ 08-06-2020 న జంగం నాగమణి మరణించగా ఆమే కుమారులు బస్వలింగం, సిద్ధలింగస్వామి, జ్యోతిలింగం విరాసత్ పట్టా చేసుకొని కబ్జాల ఉండి పొలంలో పంటలు సాగు చేస్తూ అనుభవిస్తున్నారు.కోర్టులో కొనసాగుతుండగానే మరోసారి తేది 26-03-2022న ఆ ముగ్గురు నరేందర్ రెడ్డి 20 మంది వరకు తాపీ ఎస్సి అట్రాసిటీ కేసు పెట్టిస్తా అని బెదిరిస్తూ దౌర్జన్యంగా కడీలు పాతే ప్రయత్నం చేయగా అదేరోజు పోలీసులకు జ్యోతిలింగం పిర్యాదు చేయడంతో పోలీసు వారు వారికీ జ్యోతిలింగం కబ్జాలో ఉన్న పొలం లోకి వెళ్ళకండి అని వారికి వార్నింగ్ ఇచ్చారు. రెండు సార్లు ఆ ముగ్గురికి మద్ధతుగా వచ్చిన నరేందర్ రెడ్డికి కోర్టులో కేసు ఉండగా సరిగె నరేష్ జిపిఎ కమ్ సెల్ చేశాడు.నట్టల రమేష్ ఏనుగు నాగిరెడ్డికి రాఘవేందర్ ఏనుగు మాణిక్ రెడ్డి అమ్మినారు.జ్యోతిలింగం ఆయన కుటుంబ సభ్యులు కబ్జాలో ఉన్న పొలమును కబ్జాచేసే ప్రయత్నాలు చేస్తున్నారు.కొంత మందికి మీకు డబ్బులు ఇస్తా కబ్జా ఇప్పించండి అని వారి తోటి జ్యోతిలింగం కుటుంబం వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారు.రెవెన్యూ రికార్డు లో ఉన్న లోపాలు తెలుసుకొని దౌర్జన్యం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి ఉన్నతాదికారులు స్పందించి ఎంజాయ్ మెంట్ సర్వేచేసి (మొఖామైన నిర్వహించి ) కబ్జాదారుల నుండి మా భూములను కాపాడాలని రైతులు వేడుకొంటున్నారు.

**★తరతరాల నుంచి ఆ భూమిలో నాగమణి కుటుంబ సభ్యులే కబ్జాలో ఉన్నారు : బచ్చంగారి సోమిరెడ్డి (సిద్దులూర్)**

సిద్దులూర్ నా యొక్క సర్వేనంబర్ 255 (పాయగా) నా పొలంకు అనుకోని ఉన్న తూర్పు దిక్కు ప్రక్కపొలం (చించలం)లో జ్యోతిలింగం ఆయన కుటుంబ సభ్యులు సాగుచేస్తున్న పొలంలో వారి తాత సిద్దయ్య వారి తండ్రి రుద్రమణయ్య వారి తల్లి నాగమణి తరతరాల నుండి కబ్జాలో ఉన్నారు. వారి పెద్దమనుషుల సమాధులు కూడ ఇదే పొలంలో ఉన్నాయి. వారి తల్లి చనిపోవడంతో ఇదే పొలంలో సమాధి చేసి సమాధి కట్టినారు. ప్రస్తుతం పొలంలో మంచి జనుము పంట వేసినారు. కాగా సర్వేనంబర్లకు నక్షకు పొంతనలేదని కొందరు రియల్టర్లు పొలంను దౌర్జన్యంగా కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వారు పొలం చుట్టూ కడీలు పాతి ఇనుప కంచెతో ఫెన్సింగ్ చేసుకున్నారు. తాతల కాలం నుండి కబ్జాలో ఉన్న రైతులకే భూములు దక్కేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలి.

# రోడ్డు నిర్మాణ పనుల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు



రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వే వివరాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్

మొదటిపేజీ తరువాయి...

శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో పంచాయతీరాజ్, రోడ్డు, భవనాల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖల ఇంజనీయర్‌లు తనిఖీలు నిర్వహించి అంచనాలు రూపొందించాలని తెలిపారు. పనులు చేపట్టే క్రమంలో తాగునీటి సరఫరా పైపులైన్, విద్యుత్ స్తంభాల తొలగింపుకు అయ్యే ఖర్చులపై నివేదికలు తయారు చేయాలన్నారు. తాగునీటి సరఫరా పైపులైన్‌లపై రోడ్డు నిర్మాణ పనులు చేపట్టరాదని, హడవుడిగా కాకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ముందుగానే తొలగించి పనులు చేపట్టాలన్నారు. పనుల్లో అసలత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని సూచించారు. అటవీ ప్రాంతంలో రోడ్డు వేసే క్రమంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకంర్ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌నాయక్, విద్యుత్‌శాఖ ఎస్ఈ నీలావతి, సంజీవరెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్‌మోహన్, అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్, ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఈఈలు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్**

తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ శుక్రవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో అధికారులతో సమీ క్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వే ప్రక్రియ గురించి తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో అడిగి తెలుసు కున్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారి వివరాలను సేకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



కొత్త రేషన్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్

**సర్వేను పరిశీలించిన తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కొత్త రేషన్ కార్డుల సర్వేను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ పరిశీలించారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి పుట్టినరోజున మాడ్గులలో రక్తదాన శిబిరం



▶▶ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

▶▶ ఆరోగ్యవంతులైన యువత, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 17): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11-30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రక్తదాన శిబిరం వివరాలను శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరిస్తూ ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ఆరోగ్య వంతులైన యువతీ, యువకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయ కులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కసిరెడ్డి అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# నిబంధనలు పాటించండి – క్షేమంగా ఇల్లు చేరుకోండి

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో రవాణశాఖ అధికారి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 17) : వాహనాలు తీసుకొని రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని షాద్‌నగర్ రవాణా శాఖ అధికారి వాసు సూచించారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా భారీ వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా నెల రోజుల పాటు వాహనదారులకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సమాజానికి కొంత మేలు చేసిన వారవుతారని తెలిపారు. ఎక్కువగా ప్రమాదాలు జరగడానికి సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం తాగి నడపడం కారణమవుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. అంతేకాకుండా భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్ర లేకుండా ప్రయాణం చేయరాదని, విశ్రాంతి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ వంటి పరీక్షలను నిత్యం చేయించుకోవాలని సూచించారు. అతివేగంతో వాననాలు నడపడం ద్వారా వాహనం నడిపే వారికే కాకుండా ఎదురుగా వచ్చే వారికి ప్రమాదకరమని అన్నారు. చిన్న, పెద్ద ఎలాంటి వాహనాలైనా వెనకభాగంలో ఎరుపు రంగు రేడియం స్టిక్కర్, ముందు భాగంలో తెలుపు రంగు రేడియం స్టిక్కర్లు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ ఫయాజ్ హుస్సేన్, కానిస్టేబుల్ శ్రీకాంత్, వినయ్‌కుమార్, డీవీఐ సంతోష్ రెడ్డి, హోంగార్డులు భూపాల్, అశోక్, స్టార్ ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన మణికొండ మున్సిపల్ నాయకులు...







మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 17)ః కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతులతో వ్యవహరిస్తున్న తీరుపై మోసపూరిత వాగ్దానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చెవెళ్లే నియోజకవర్గంలోని షాబాద్ రైతుల పక్షాన చేస్తున్న దీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తలపెట్టిన జంగ్‌సైరన్‌కి రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జి, యువ నాయకులు పట్లొళ్ల కార్తీక్‌రెడ్డి పిలుపుమేరకు మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి నెక్నాంపూర్ గవర్నమెంట్ పాఠశాల వద్ద ఏకీకృతమై కలిసి క ట్టుగా దీక్షకు బయలు దేరి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, రూపారెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, గోరికంటి విఠల్, సంగం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, ఆరీఫ్ మహమ్మద్, సుమనలిని, అన్ను, మంజూ, రేఖ, అనూష, గీతా, హరి, తిరుపతి,రవిసాగర్, బుద్దొలుబాబు, దీలిప్, భాను, శ్రీనివాస్‌చారితో పాటు పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐగా పదోన్నతి పొందిన ఏఎస్ఐకి మాజీ జడ్‌పిటిసి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 17): కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న నిరంజన్ ఎస్.ఐగా పదోన్నతిపొందాడు. ఈ మేరకు కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ శుక్రవారం స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్.ఐ గా పదోన్నతిపొందిన నిరంజన్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ జడ్‌పిటిసి మాట్లాడుతూ వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ తులసి రాంనాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, శారద పాండు, మాజీ ఏఎమ్‌సి డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, శ్రీను, లక్ష్మణ్, రమేష్, సుదర్శన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

## సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 17): ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ పేరుతో రైతుల నుండి బలవంతంగా తీసుకున్నారని, వారికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు.గ్రీన్‌పీల్డ్ రోడ్డుకు 330 ఫీట్లతో నిర్మాణానికి రైతుల నుండి సేకరించిన రైతులను శుక్రవారం లేమూర్, అగర్‌మియాగూడ, తిమ్మాపూర్ గ్రామాల రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బహిరంగ మార్కెట్‌లో నాలుగు నుండి ఆరు కోట్లు పలుకుతుంటే ప్రభుత్వం 60 నుంచి 70 లక్షలు రైతులకు ఇచ్చి చేతులు దులుపుకుంటాన్నారని రోపించారు. రైతుల ఏకాభిప్రాయం లేకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా భూములను బలవంతంగా తీసుకోవడం సీపీయం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రైతులకు అన్యాయం జరిగితే ప్రజాసంఘాలు, సీపీఎం పార్టీ చూస్తు ఊరకోదని రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శులు మధుసూధన్‌రెడ్డి, అంజయ్య, కుమార్, శ్రీనివాస్, బుట్టి బాల్‌రాజ్, శేఖర్, శివశంకర్, కవిత పాల్గొన్నారు.

# నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు

★ఎస్ఎన్ డిపి నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ రహమత్ బేగ్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జల్ పల్లి మున్సిపాలిటీ నబీల్ కాలనీలో జరుగుతున్నటువంటి నాలా పనులను మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జ్ అహ్మద్ సాది, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రహమత్ బేగ్ మాట్లాడుతూ. నబీల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోని, ప్రజల అందుబాటులోకి తేవాలని కోరారు. నాలా పనులు పూర్తయితే, ముంపు సమస్య నుండి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఇస్రాత్ ఆయేషా, కౌన్సిలర్లు అహ్మద్ కసాది,హస్సన్ షా, ఉమర్ భూమ్, మున్సిపల్ అధికారులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

# రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 17): ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి ఫోర్త్ సిటీని కలుపుతూ నిర్మించడానికి తలపెట్టిన 300 పీట్ల గ్రీన్ ఫీల్డ్ రహదారికి భూసేకరణకు ప్రభుత్వం ఆదేశించింది.ఈ మేరకు శుక్రవారం మండలంలోని బేగరికంచ గ్రామ రైతులతో తహసీల్దార్ గోపాల్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు హైతుబద్ధమైన పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూడీ తహసీల్దార్ తారక్, ఆర్ ఐ యాదగిరి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

● మాతృ అభయ అనాధ శరణాలయంలో రక్తదాన శిబిరం
● అధిక సంఖ్యలో పాల్గొన్న అభిమానులు




తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు.

మేడిపల్లి,మేజర్న్యూస్(జనవరి17):పట్టభద్రుల ఎమ్మెల్సీ చింత పండు నవీన్ (తీన్మార్ మల్లన్న) జన్మదిన వేడుకలు క్యూ న్యూస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని శ్రీ సాయి నగర్ పరిదిలోని మాతృ అభయ అనాదశ్రమంలో అభిమానులు బలకారి సుధాకర్ పటేల్,దొంద మల్లేష్ యాదవ్,కె.రవి కుమార్ పటేల్ ఆద్వర్యంలో నిర్వహించిన బ్లడ్ క్యాంప్ కు అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రేలారే గంగా హాజరై ఆడిపాడి పిల్లలను ఉత్రతలూరించారు. తీన్మార్ మల్లన్న పాల్గొని అనాధ పిల్లల మద్య కేక్ కట్ చేసి వారికి బియ్యం, బకెట్లు,జగ్గులు అందించిన అనంతరం అందరికి బోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా బలకారి సుధాకర్ పటేల్ మాట్లాడుతూ ......పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న మహానుభావుడని, ఆయన మాట్లాడే ప్రతి



చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న తీన్మార్ మల్లన్న.

మాటకు లక్షల మందిని కదిలించే శక్తి కలవాడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. అమాకులను పీడిస్తున్న నాయకులకు యముడిగా మారి ప్రజల పక్షాన పోరాడుతున్న యువతరం నాయకుడని అన్నారు. అలాగే రాష్ట్రంలో అదిక సంఖ్యలో ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలని అందరిని ఐక్యం చేస్తు ముందుకు సాగుతున్న నాయకుడని ఆయన కలలకు మనందరం సహాయసహకారాలు అందించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.




చిన్నారులకు బియ్యం, బాకెట్లు అందజేస్తున్న దృశ్యం.

# నిజాలను నిర్భయంగా రాస్తూ "సూర్య" అందరికి ఆదర్శంగా నిలవాలి...

● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ● సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎంఆర్



సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తాండూరు రూరల్,మేజర్న్యూస్(జనవరి 17): నిజాలను నిర్భయంగా రాస్తూ "సూర్య"అందరికి ఆదర్శంగా నిలవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. పత్రిక రంగంలో నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ 18 వసంతలోకి అడుగుపెట్టిన సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుక్రవారం తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ 18 వసంతాలుగా కొనసాగుతున్న పత్రిక సూర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రిక అని కొనియడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె.నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, డా.సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం చంద్, పి.లక్ష్మారెడ్డి, ఘాజీపూర్ నారాయణరెడ్డి, పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోతి గోపాల్, కురువ మల్లప్ప, రాము చెంగోల్, రాస్నం మల్ రెడ్డి, జగదీష్, లొంక నరసింహులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌళిక వసతులకే ప్రజా ప్రభుత్వం పెద్దపీఠ...

● పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ● పీర్జాదిగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పీర్జాదిగూడలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ అమర్ సింగ్.

మేడిపల్లి, మేజర్న్యూస్ (జనవరి 17): మౌళిక వసతులకే ప్రజా ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో శుక్రవారం పలు డివిజన్లలో నగర మేయర్ అమర్ సింగ్, మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పీర్జాదిగూడ కార్పోరేషన్ లోని ప్రతి డివిన్లోని ప్రజలకు మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, చిలుముల జగదీశ్వర్ రెడ్డి,వివిధ కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన

# పలువురు కటకటాల్లోకి...

● తీర్పు చెప్పిన సెకండ్ క్లాస్ మేజిస్టేట్ ఉమాహారతి
● వివరాలు వెల్లడించిన సిఐ సంతోష్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 17): డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన పలువురికి జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించారు. వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు తాండూరు కోర్టులో సెకండ్ క్లాస్ మేజిస్టేట్‌గా వ్యవహరిస్తున్న శ్రీమతి ఉమాహారతి శుక్రవారం నాడు తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను తాండూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) సంతోష్ కుమార్ వెల్లడించారు. తాండూరు పట్టణ పరిధిలో పట్టుబడిన కొందరు మద్యం సేవించి వాహనాలు నడపడం తో కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున మేజిస్టేట్ ఉమాహారతి జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆకాష్ అనే వ్యక్తికి మూడు రోజుల జైలు తోపాటు వెయ్యి రూపాయలు జరిమానా, రాజ్ కుమార్ అనే వ్యక్తి కి ఒక్క రోజు జైలు తోపాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు అలాగే తాండూరు పట్టణంలో డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర ధృవ పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన 11 మందికి ఒక్కొక్కరికి 1250/- రూపాయలు మరియు తోపుడు బండ్ల తో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 1250/- రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# దేవాలయల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది

● మంబాపూర్‌లో నూతన చెర్మన్స్ ప్రమాణ స్వీకరం
● టెంపుల్స్ అభివృద్ధి కోసం పాలక మండల్లు ముందుండాలి ● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 17): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుంది అని, అందుకు గాను పాలక మండల్లు కూడా ముందుడాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు రెండు టెంపుల్స్‌కు నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకరం చేశారు. ఇందులో శ్రీ గోపాల స్వామి దేవాలయం కు నూతన చెర్మన్ గా ముద్దేలి రాములు (రిటైడ్ హెడ్ మాస్టర్ )హనుమాన్ దేవాలయం కు నూతన చెర్మన్‌గా వర ప్రసాద్ గౌడ్ తో పాటు సభ్యులు ప్రమాణ స్వీ కరం చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలఅభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద తీసుకుంటాం అని అన్నారు కొత్త పాలక వర్గం అభివృద్ధి లో ముందు ఉండాలని అన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, తాండూరు, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ చెర్మన్స్ బాల్ రెడ్డి, అంజయ్య, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ నారాయణ రెడ్డి, సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, నారాయణ రెడ్డి, విశ్వనాథ గౌడ్, దార సింగ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చెర్మన్స్ ఐన రాములు, ప్రసాద్ గౌడ్ లను పలువురు ఘనంగా సన్మానం చేశారు.



# వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయండి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 17): మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 28న మహేశ్వరం లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో మహేశ్వరం మండల్ ఇంచార్జీ బక్కనీ రవి మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ప్రజా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ల నరసింహ మాదిగ , ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, గట్ట గల్ల ప్రశాంత్ మాదిగ నాయకుల హనుమ గళ్ళ చంద్రయ్య,,యాచారం జంగయ్య , ఒత్తుల రఘుపతి సీనియర్ నాయకులు, స్వర్ణ గంటి నందం మాజీ సర్పంచ్, దుబ్బచెర్ల మాజీసర్పంచ్ సత్యం, సురేష్ , వెంకటయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లు మడమ తిప్పకుండా మాదిగ జాతి రాజి లేని పోరాటం చేసిందన్నారు. ఈ పోరాట ఫలితంగా వర్గీకరణ ప్రక్రియ తుది దశకు చేరిన సందర్భంలో అమలులోకి తీసుకువచ్చేల చేసి అంతిమ ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగ ప్రజా ప్రతినిధులు

## 28న మహేశ్వరం మందకృష్ణ మాదిగ రాక

తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయి సమయాన్ని ఈ కార్యక్రమానికి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.దేశమంతా ఎస్సీ వర్గీకరణ న్యాయమని మద్దతు తెలుపుతున్న మాల సామాజిక వర్గాల్లోని స్వార్థపరులు మాత్రం పట్టు విడవకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తూ సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ధన బలం, రాజకీయ బలం మీడియా బలం ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ప్రభుత్వానికి అడ్డు తగులుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కుట్రలకు డప్పుతోనే దీటైన సమాధానం చెప్తామని అన్నారు. వేల గొంతులు లక్షల డప్పులతో వర్గీకరణ వ్యతిరేకులను ఓడించి తీరుతామని అన్నారు. జనవరి28న ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు సంకకు డప్పును వేసుకొని దండోరా మోగిస్తూ మహేశ్వరంకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించక తప్పదని హెచ్చరిస్తున్నం. 1000 డప్పులతో రంగారెడ్డి జిల్లా లోని ప్రతి గ్రామనికి గుడిసెకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలియజేస్తున్నాం అదేవిధంగా ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో హైదరాబాద్ దిక్కులన్నీ పిక్కటిల్లెల రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లె నుంచి భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాంఈ కార్యక్రమంలోబుర్ర రవి మాదిగ,ఎర్ర కృష్ణ మాదిగ, జంగయ్య మాదిగ, శేఖర్ మాదిగ, నందిగామ నరసింహ మాదిగ, ప్రవీణ్ మాదిగ, కృష్ణ మాదిగ, సత్యం మాదిగ, దర్శన్ మాదిగ, జంగయ్య మాదిగ, మహేష్ మాదిగ, ఆగమయ్య మాదిగ, శంకరయ్య మాదిగ, నరసింహ మాదిగ, గణేష్ మాదిగ, అర్జున్ మాదిగ, యాదగిరి మాదిగ, స్వామి మాదిగ, మల్లేష్ మాదిగ, శివ మాదిగ, గొల్లూరు శ్రీశైలం మాదిగ, కొత్తగూడెం జగన్, యాచారం దశరథ మాదిగ, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# శివ నామస్మరణతో ఆత్మశుద్ధి జరుగుతుంది

## గురుస్వామి కమ్మరి భూపాలాచారి





జిల్లేడు చౌదరిగూడ,జనవరి17(మెజర్ న్యూస్): శివ దీక్షలో శివ నామస్మరణతో ఆత్మశుద్ధి జరుగుతుందనీ గురు స్వామి కమ్మరి భూపాలాచారీ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శుక్రవారం కొందుర్గ్,పరిగి, కుల్కచర్ల, ఫరూఖ్ నగర్ మండలాలు చెందిన శివ స్వాములకు రుద్రాక్ష మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మల కన్నా మానవ జన్మ పవిత్ర మైనదని అన్నారు. భగవంతుణ్ణి సాక్షాత్కారం చేసుకోవడానికి చాలా అనువైన జన్మ కఅందరూ భగవంతుని ఆరాధన చేసి ఆత్మశుద్ధి చేసుకోవాలని సూచించారు దీక్షా నియమాలను అనుసరించి మెలగాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల గ్రామాల శివ భక్తులు పాల్గొన్నారు.

# డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 17) : డ్రోన్ సహాయంతో పంట పొలాల్లో మందులను పిచికారి చేసే విధానాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ.. డ్రోన్ సహాయంతో మందులను పిచికారి చేయడం ద్వారా రైతులకు మందులు తక్కువ మోతాదులో ఖర్చు కావడం జరుగుతుందని అదేవిధంగా రైతులకు డబ్బులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృపా శంకర్, తరునేందు సింగ్, ఏడిఏ సుజాత, ఏఈవో లింగస్వామి, కృషి విజ్ఞాన కేంద్రం బృందం చౌహన్,దిలీఫ్, కృపా, రత్నాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహాధర్నాలో పాల్గొన్న జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా షాబాద్ మండలం హెడ్ క్వార్టర్ లో సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ రైతు దీక్షలో పాల్గొనడానికి జల్ పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షర్ఫుద్దీన్ హమీద్, జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.


# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తుంది

## – బీజేఎంపీ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 17) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనను అందిస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతో కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తుందని అన్నారు. రైతు దీక్ష కార్యక్రమం చేపడితే అయినా కాంగ్రెస్ పాలకులకు బుద్ధి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను అణచివేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కుట్రలతో ప్రతిపక్షాలను భయపెట్టాలని చూస్తున్నారని, కానీ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా తిప్పి కొట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నాయకులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూధిని స్మారక క్రీడాపోటీల విజేత జట్లకు బహుమతుల అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 17): మాడ్గుల మండల కేంద్రంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ క్రీడాపోటీలు ఏర్పాటుచేశారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంలో రవి జట్టు, ద్వితీయస్థానంలో శరత్ జట్టులు నిలిచాయి. అదేవిధంగా వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానంలో రామకృష్ణ జట్టు, ద్వితీయస్థానంలో విష్ణు జట్టులు నిలిచాయి. గురువారం మాడ్గుల మండల కేంద్రంలో నిర్వహించిన సూధిని 83వ జయంతి సందర్భంగా ఆయా విజేత జట్లకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు టోర్నమెంట్ల నిర్వాహకులైన కాంగ్రెస్ నేత సూధిని శరత్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సూధిని జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని యువతకు క్రీడాపోటీలు ఏర్పాటుచేసిన శరత్‌రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# సాగుకు ఉపయోగపడని భూముల సర్వే పరిశీలన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః సాగుకు ఉపయోగపడని భూములను సర్వే చేస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి నరసింహారావు తెలిపారు. రైతుభరోసా సర్వేలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామాన్ని జిల్లా వ్యవసాయాధికారి నరసింహారావు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సాగుకు పనికిరాని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ఎన్ని ఎకరాలు తదితర అంశాలను స్థానిక అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో వివరాలను సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో సాగుకు ఉపయోగపడని భూములను పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ వ్యవసాయశాఖ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఏవో శంకర్‌లాల్, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయి
- సీఎం రేవంత్‌రెడ్డి స్పోర్ట్స్ పాలసీని అమలులోకి తీసుకురావడం అభినందనీయం
- యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

కొడంగల్, జనవరి 17 (మేజర్ న్యూస్) : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయని యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం కొడంగల్ పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడే పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పోర్ట్స్ పాలసీని అమలులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తూ



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, ఇంజనీరింగ్, జూనియర్ కళాశాలలను ప్రభుత్వం మంజూర్ చేయడం జరిగిందన్నారు. కొడంగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలు యువతలో పోటీ తత్వం, స్పూర్తిని పెంచడంతో పాటు మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను స్పూర్తిగా తీసుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల ఉత్సాహం పెరగడంతో పాటు ఈ పోటీ సమాజంలో ప్రతీ సమస్యను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను ఉత్సహపర్చేందుకు నాయకులు కబడ్డీ ఆడారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో 25 జట్లు ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు తృతీయ బహుమతి రూ.10వేలు 4వ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జె. కృష్ణంరాజు, జీ.రాము, యం.వెంకటేశ్, సయ్యద్ అశ్వాఖ్, సంతోష్, రాజేందర్, దామోదర్‌రెడ్డి, నర్సప్ప, ఎల్.చంద్రప్ప, నవీన్, రామక్రిష్ణ, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న యం.కృష్ణంరాజు

# బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం..

- ప్రమాదంలో యువకుడు మృతి



బొంరాస్‌పేట్, జనవరి 17 (మేజర్‌న్యూస్): బైక్‌ను డీసీఎం ఢీకొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో జరిగింది. బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల మేరకు..మండలంలోని మైసమ్మగడ్డ తండాకు చెందిన వెంకటేశ్ (22), స్నేహితుడు సంతోష్ (20) ఇద్దరు కలిసి శుక్రవారం టీఎస్ 34 హెచ్ 7307 నెంబరు గల బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్–బీజాపూర్ హైవేలో రంగయ్యవాడుక సమీపంలో ఎదురుగా వస్తున్న యంహెచ్ 13 డిక్యూ 9386 నెంబరు గల డీసీఎం బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటేశ్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందగా సంతోష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సంతోష్‌ను చికిత్స కోసం పరిగికి తరలించి వెంకటేశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సెలవుల నిమిత్తం తండాకు వచ్చి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్న వెంకటేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ సంఘటనపై మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎ స్సై తెలిపారు.



సంఘటన స్థలంలో వెంకటేశ్ మృతదేహం

# మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

- ఎండి అబ్దుల్ అమీర్ (అజ్జు)
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అమీర్‌కు ఘన సన్మానం



అబ్దుల్ అమీర్‌ను సన్మానిస్తున్న మజీద్ కమిటీ సభ్యులు.

మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అమీర్ (అజ్జు) అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా ఎండి అబ్దుల్ అమీర్ (అజ్జు)ని శుక్రవారం బోడుప్పల్ మజీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అమీర్ మాట్లాడుతూ.. మైనార్టీ యువత అభివృద్ధి. సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, తనవంతు బాధ్యతగా వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇస్లాం పఠాన్,ఉపాధ్యక్షుడు మహ్మద్ యాకూబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అజ్గర్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ గౌస్ పాషా. కోశాధికారి ఆసిఫ్ అలీ షేక్ తదితరులు ఉన్నారు.

# మనమరాలని అమ్మకానికి పెట్టిన అమ్మమ్మ...

- 100 డయల్
- అంగన్వాడి సూపర్వైజర్ ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగింత...

మర్పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): సొంత కూతురు యొక్క కూతురుని (మనుమరాలిని) అమ్మమ్మ అమ్మకానికి పెట్టిన హృదయ విచారకరణ సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది.. అంగన్వాడి సూపర్వైజర్ రిజ్వానా బేగం తెలిపిన వివరాల ప్రకారం... ఘనపూర్ గ్రామానికి చెందిన జానీ యాదమ్మ రాములు కుటుంబం వీరికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు.. ఇద్దరి కుమార్తెల వివాహాలు జరిగింది .ఇందులో సౌందర్య హైదరాబాద్ వెళ్లి ప్రేమ వివాహం చేసుకుంది. వారు అక్కడే ఉంటున్నారు యాదమ్మ కూడా కూతురు వద్దే ఉంటూ అప్పుడప్పుడు సొంత గ్రామం ఘనపూర్ గ్రామానికి వస్తుండేది. ఇంతలోనే సౌందర్య పాపకు జన్మనిచ్చింది... సౌందర్యకు మనకి మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో మనమరాలని ఘనపూర్ గ్రామానికి తీసుకొచ్చి ఇక్కడే నడుపుకుంటుంది పాపం వయసు సుమారుగా ఆరు సంవత్సరాల పైన ఉంటుంది.. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఇంట్లోని సామానును,పాపను నీట్ గా తయారుచేసి ఆటోలో ఎక్కుతుండగా అనుమానం వచ్చిన కొందరు 100 డయల్‌కు ఫోన్ చేయడంతో పోలీసులు గ్రామానికి వెళ్లి పాపను అంగన్వాడి టీచర్ సూపర్వైజర్‌లు మర్పల్లి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి అమ్మాయిని వికారాబాద్‌లోని శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు.




కుమారునికి కూడా మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో మూడు నాలుగు నెలల క్రితం మృతి చెందినట్లు గ్రామస్తులు ఎవరు వెళ్లకపోవడంతో పంచాయతీకి చెందిన ట్రాక్టర్లో తీసుకెళ్లి అంత్య క్రియలు చేసినట్లు సమాచారం..

# మాదారం క్రైస్తవ స్మశానవాటికలో మట్టి తవ్వకాలను అడ్డుకోవాలి

- తహసిల్దార్‌కు పాస్టర్స్ ఫెలోషిప్ ఫిర్యాదు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 17): మాదారంలోని క్రైస్తవ స్మశానవాటికలో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని ఘట్‌కేసర్ మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ప్రతినిధులు ఘట్‌కేసర్ తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాదారం రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 195/2లో 8ఏళ్ల క్రితం 5 ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం క్రైస్తవ స్మశానవాటికకు కేటాయించారని, ఇటీవల కొందరు వ్యక్తులు పి.సి.డబ్ల్యూ,ఏ.జి.ఎం అనే వ్యక్తిగత ఫెలోషిప్‌గా ఏర్పడి క్రైస్తవ సమాజానికి తెలియకుండా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటూ మట్టి తవ్వకాలను చేపడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. మట్టి తవ్వకాలను చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నారపల్లి మాజీ సర్పంచ్ డి.రాజేష్, డి.సుంధర్‌రావు(పుల్లయ్య), పాస్టర్‌లు ఎస్.ఎఫ్రాయిమ్, మార్టిన్, సునీల్, జాన్, బీ.ఎస్.కేఫా ఉన్నారు.

# బాధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ ఆర్థిక సహాయం

కొడంగల్, జనవరి 17 (మేజర్ న్యూస్):
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గుండ్లకుంట అబ్దుల్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి స్పందించారు. తన వంతుగా అందించిన రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని నాయకులు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఆశప్ప, పకీరప్ప, గోపాల్, కె.సాయికుమార్, ఎన్.మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలి

- ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేయాలి
- లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 17)ః నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే క్షేత్ర స్థాయిలో పరిశీలన కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరెట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల తహసీల్దార్‌లు వ్యవసాయ అధికారులు, ఎంపిడిఓ లు.. స్పెషల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపికనాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేయాలనీ, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఫామ్ ప్లాట్స్, ఫామ్ హౌస్‌లను గుర్తించి సర్టిఫికెట్ ఇవ్వాలని, సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. సర్వే 20వ తేది వరకు పూర్తి చేయాలనీ, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శ కంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి, డిపిఓ జయసుధ, డిఎస్‌ఓ మోహన్ బాబు, తహసీల్దార్ లు,మండల అభివృద్ధి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎవరొస్తే మాకేంటి... మేము దర్జాగా కబ్జా చేస్తాం'

- బోర్ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తికి నోటీసులు
- త్వరలోనే కూల్చివేస్తాం : అధికారులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):సూర్య కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ 20వ వార్డు, ఫిరంగినాల సమీపంలో ప్రజలకు ఉపయోగపడే బోర్ స్థలాన్ని కబ్జా చేసి, కరెంటు పోల్, ట్రాన్స్ఫార్మర్ ఉన్న అవేవీ తమకు పట్టనట్టుగా ఓ వ్యక్తి తన ఇష్టారాజ్యంగా బోర్ స్థలాన్ని కబ్జా చేశాడు.కబ్జా చేసిన స్థలంలో ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దాంతో గురువారం సూర్య నేటి దినపత్రికలో 'ఎవరొస్తే మాకేంటి... మేము దర్జాగా కబ్జా చేస్తాం'అనే కథనం ప్రచురితమయ్యింది. సూర్య కథనానికి ఉన్నత అధికారులు స్పందించి,బోర్ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తికి శుక్రవారం మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. బోర్ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను త్వరలోనే కూల్చివేస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే బోర్ స్థలంపై వార్త ప్రచురించి, కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడిన సూర్య దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.


OFFICE OF THE JALPALLY MUNICIPALITY : : RANGA REDDY

From
Sri B. Venkatram,
Municipal Commissioner,
Jalpally Municipality.

To
The Public Information Offi
Ranga Reddy District.

Lr. No. E1 / Adverse News / 04 /2025, Dated: 16.01.2025

Sir,

Sub:- Jalpally Municipality – Paper clipping of Surya News Rangareddy, Dated:16.01.2025 stating as – "EVARO MAKENTI... MEMU DARJAGA KABZA CHESTUM..." – R submitted – Regarding.

Ref:- Paper clipping dated:16.01.2025- Surya News paper, Rang

With reference to the subject cited, it is to submit that, a paper appeared in Surya News Paper, Rangareddy dated: 16.01.2025 statin "EVARO VASTE MAKENTI... MEMU DARJAGA KABZA CHESTUM..." connection it is to submit that a Notice has been issued to the fir direction to dismantle the boundary wall constructed by occup Government borewell, Electric Pole and Transformer within (07) day and also to take appropriate approvals from the concern authority t plastic scrap related business.

Hence rejoinder is submitted.

Thanking You,

Yours faithfu

Commiss
Jalpally Muni

Copy submitted to :

1. The District Collector, Ranga Reddy for favour of kind information.
2. The Additional Collector (LBs), Ranga Reddy for favour of kind infor

కబ్జా చేసిన వ్యక్తికి నోటీసులు




# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేయాలి

- జిల్లా ప్రత్యేక అధికారి కే. శశాంక


సర్వేను పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి శశాంక్

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి/షామీర్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 17)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందించేందుకు జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేయాలని జిల్లా ప్రత్యేక అధికారి కే. శశాంక స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట్ తహసిల్దారు కార్యాలయంలో కలెక్టర్ గౌతంతో కలిసి పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి, వ్యవసాయ యోగ్య భూముల వివరాలను సర్వే నంబర్ల ఆధారంగా ఖచ్చితంగా గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని, తహసిల్దార్లు సమగ్ర నివేదికలను పరిశీలించాలని సూచించారు.

**రైతు భరోసా పథకం అమలు:** భూ భారతి(ధరణి) పోర్టల్‌లో నమోదైన భూములకు మాత్రమే పంట పెట్టుబడి సాయం అందించాలన్నారు. వ్యవసాయేతర భూములను, లేఅవుట్లు, మైనింగ్ భూములు, గోదాములు వంటి వాటిని గుర్తించి తొలగించాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం:** భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి రూ. 12,000 నగదు సాయం అందించేందుకు ఉపాధి హామీ పని దినాల ఆధారంగా అర్హులను గుర్తించాలని తెలిపారు. ఉపాధి హామీ కార్డులను ఆధార్‌తో లింక్ చేయడం ద్వారా తుది జాబితాలను సిద్ధం చేయాలని, గ్రామసభల్లో ఈ జాబితాలను చర్చించి ఆమోదం పొందాలని సూచించారు.




**రేషన్ కార్డుల ప్రక్రియ:** గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణాల్లో రూ. 2 లక్షలలోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలు:సమీక్ష అనంతరం ఆలియాబాద్ గ్రామంలో ఇళ్ల దరఖాస్తుదారైన పద్మ ఇంటిని సందర్శించి వివరాలు సేకరించారు. తూంకుంటలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, శామీర్‌పేట్ తహసిల్దారు యాదగిరి, డీఆర్‌డీవో సాంబశివరావు, వ్యవసాయాధికారి చంద్రకళ, పౌరసరఫరా అధికారి సుగుణబాయి, హౌసింగ్ పీడీ రమణమూర్తి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమతబాయి తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 17): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్ తో కలిసి బాలాపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను అదేవిధంగా 15వ డివిజన్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ తో కలిసి సిపిఎన్ఆర్ గ్రీన్ సిటీ కాలనీ సీతా హోమ్స్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దశలవారీగా ప్రతి కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేయాలని అన్నారు.అదేవిదంగా 31వ డివిజన్లోని బాలాజి నగర్లో రేష న కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను వేరిఫికేషన ప్రక్రియను పరిశిలించిన మేయరు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరెడ్డి, కాలని అధ్యక్షుడు కొండ శ్రవణ కుమారు యాదవ సిబ్బంది కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రేకుల శశిధర్ రెడ్డి, శ్రీనివాస్, కాలనీవాసులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రేషన కార్డుల పరిశించుట

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కరుణాకర్‌రెడ్డి


బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కరుణాకర్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గోనె కరుణాకర్‌రెడ్డితో పాటు మరో వంద మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సర్వేనంబర్ 869లో జోరుగా అక్రమ నిర్మాణాలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 17): ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. చౌదరిగూడ గ్రామం కొర్రెముల రెవెన్యూ సర్వేనంబర్ 869 ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. నకిలీ పట్టాలతో ఇదంతా జరుతున్నట్లు తెలిసింది. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాడుదాం

● గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాలుగా యూనిట్లుగా ఏర్పడుదాం ● ప్రజలను చైతన్య వంతం చేద్దాం

● బీసీ మేధావుల సదస్సులో రాజ్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 17)ః

బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బిసి మేధావుల సదస్సులో జాతీయ బిసి కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను దశలవారీగా నెరవేర్చుతూ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ఆయన కోరారు. శుక్రవారం నాడు హైదరాబాద్ కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో తెలంగాణ ముఖ్య నాయకులు బీసీ మేధావుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గుజ్జ సత్యం గుజ్జ కృష్ణ నీలం వెంకటేష్ రాజ్ కుమార్ తక్షరులు పాల్గొన్నారు.రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య



ధోరణి ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్ల సాధనకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డిమాండ్లను సాధించే దిశగా వివిధ రూపాల్లో ఉద్యమాలను నిర్మించడానికి గ్రామాలు మండలాలు జిల్లా కేంద్రాలు యూనిట్లుగా ఏర్పడి సమావేశాలు నిర్వహి ంచి ప్రజలను చైతన్య పరచాలని అన్నారు డిమాండ్ల సాధనకు ప్రజల భాగ్యస్వా మ్యంతో వివిధ పద్ధతులతో నిరంతరం ఉద్యమాలు నిర్మించాలని రాజ్ కుమార్ కోరారు.

# జుంటుపల్లి శ్రీరామలింగేశ్వర సన్నిధిలో శివ దీక్షలు ప్రారంభం



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 17)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం నీటి కుండల మధ్యలో స్వయంభుగా వెలసిన బ్రహ్మసూత్రం కలిగిన శివాలయం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో సన్నిధిలో (మండల దీక్షలు) శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ దీక్ష స్వీకరిస్తే ఎలాంటి పుణ్యఫలాలు లభిస్తాయో.. ప్రత్యేకంగా తెలుసుకుందాం.. శివ స్వాముల ఓం నమః శివాయ అంటూ.. స్వామివారిని నామస్మరణను స్మరించుకోవడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు మారుమోగాయి. స్వామివారి సన్నిధానంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు జంగం రాజు,జుంటుపల్లి బిచ్చయ్య స్వామి అధ్వర్వంలో శివ భక్తులు శివమాల ధరించారు. ముందుగా అర్చకస్వాములు, వేద పండితులు ప్రత్యేక పూజలు స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివ మాల ధారణను గావించారు. మహా శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి,మహా శివరాత్రి నాడు.. లింగోద్భవ సమమయంలో శివ స్వాములు మాల విరమణ చేసి..స్వామి వారిని దర్శించుకుంటారు.దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా పరమశివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకమని అన్నారు.అందుకే శుభకరుడైన మహశివుడిని భక్తులు భక్తి శ్రద్ధలతో



కొలుస్తారు.దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష అని.. మహాశివరాత్రి వరకు 41 రోజుల పాటు శివమాల ధరిస్తారు.ప్రతి రోజు సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇలా ప్రతి రోజు కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ.. కఠిక నేలపై నిద్రిస్తారు.వీటిలో శివ దీక్షలు మండల దీక్ష 41 రోజులు, అర్ధమండల దీక్ష 21 రోజులు ధరిస్తారని అర్చక స్వాములు చెబుతున్నారు. శివమాల ధరించే స్వాములు కఠిన నియమాలు పాటిస్తారని, తప్పని సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే లింగం దర్శించుకున్న తరువాతే స్వాములు మాలలు వేస్తారు. నుదుట విభూతి, చందన వర్ణం వస్త్రాలను ధరించి, కుంకుమ చందనం, మెడలో రుద్రక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో (కఠినమైన) శాస్త్రోక్తంగా నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని ఆర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ, ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయి

### జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 17)ః క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు ఆడటం వలన సమయస్ఫూర్తి, ఒకరితో ఒకరికి సమన్వయం, కలసికట్టుగా ఉండటం లాంటి అనేక మంచి అలవాట్లు వస్తాయి. కాండరాల దృఢత్వానికి వ్యాయామం తో పాటు క్రీడలు కూడ చాలా ముఖ్యం అని గెలుపు కన్నా స్పోర్ట్స్ లలో పాల్గొనడం చాలా ముఖ్యం అని తెలిపారు. జీవితంలో ఏవిధంగా విజయం సాదించాలి అనేది ఓటమి నుండే తెలుస్తుంది. క్రీడలు ఆడడం వలన శారీర కంగానూ, మానసికం గానే కాకుండా భవిష్య త్తులోకూడా ఆరోగ్యంగా ఉండటంలో, సంతో షకరమైన కమ్యూనిటీని



నిర్మించడంలో, జీవితం లో క్రమశిక్షణగా ఉండు టలో క్రీడలు ఎంతోగా నో ఉపయోగపడు తాయన్నారు. జీవితంలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకొని విజయం సాదించాలంటే ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని ఆరోగ్యంగా ఉండుటకు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఏదో ఒక క్రీడలో తప్పని సరిగా పాల్గొనాలన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్లో పోలీస్ అధికారులు రిటైర్మెంట్ వరకు ఫీట్ గా ఉండటం కొరకు క్రీడలు,వ్యాయామం చాలా ఉపయోగపడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ కార్యక్రమాలలో క్రీడలకు, వ్యాయామానికి ప్రముకృత కల్గించలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ హనుమంత్ రావు, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మాపూర్ గ్రామస్తులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 17)ః ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు లక్ష్మాపూర్ గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో అప్పాల భాస్కర్, వట్టెం శ్రీనివాస్, అప్పాల అభిరామ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న లక్ష్మాపూర్ గ్రామస్తులు

# నారపల్లి వైకుంఠదామం సందర్శించి, పారిశుధ్య పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వైకుంఠధామంలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 17) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో వైకుంఠధామంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం చేపట్టిన పారిశుధ్య పనులను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు వైకుంఠధామంలో డోజర్ సహాయంతో ముళ్ళ పోదలు, పిచ్చి మొక్కలను తొలిగించి శుభ్రం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచే విధంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, నాయకులు అబ్బవతి నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, ఆకిటి బాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పన్ను ఎగవేత కోసమే రీ అసెస్‌మెంట్‌ను అడ్డుకుంటుంది

### – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 17) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ లోని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల రీ అసెస్‌మెంట్ చేయకుండా మున్సిపాలిటీ ఆధాయానికి గండికొడుతుందని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీ ఏర్పడి 6 సంవత్సరాలు గడిచిన శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కేవలం 28లక్షల 28వేలు మాత్రమే పన్నులు చెల్లిస్తున్నారని, మున్సిపాలిటీ అధికారులు రీ అసెస్‌మెంట్ చేయడానికి యాజమాన్యం సహకరించక పోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. గతంలో పలు మార్లు రీ అసెస్‌మెంట్ కోసం వెళ్ళిన ప్రతి సారి ఉన్నత అధికారులు, బడా నాయకుల నుండి ఫోన్లు చేసి సంబంధిత అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తు వస్తున్నారని తెలిపారు. పన్నులు ఎగవేసే ధోరణి సరైనది కాదని, మున్సిపాలిటీలో పాఠశాలలకు, వ్యాపార సంస్థలకు రీ అసెస్‌మెంట్ చేసి పన్నులు విధిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల వారు రీ అసెస్‌మెంట్‌కు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహద పడుతుంటే కార్పోరేట్ కళాశాల అయిన శ్రీనిధి యాజమాన్యం రీ అసెస్‌మెంట్ చేస్తే కోటికి పైగా పన్నులు చెల్లించాల్సి వస్తుందని రీ అసెస్‌మెంట్‌ను అడ్డుకుంటుందని ఆరోపించారు. ఇట్టి వ్యవహారం పై గతంలో ముఖ్యమంత్రి కార్యలయంలో, జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. పన్ను ఎగవేత దారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# పిఆర్టియు నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 17)ః మండలం పరిధిలో జుంటుపల్లి గ్రామనికి చాకలి రాములు తండ్రి ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ పోస్టుమాస్టర్ చాకలి వెంకటయ్య చిత్రపటానికి పులా మాలవేసి నివాళులు అర్పించిన ఆర్బిఓఎల్ సీఈవో బి. శ్రీనివాస్ రెడ్డి, యాలాల ఎంఈఓ సుధాకర్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, వెంకటయ్య విశిష్ట సేవలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయి. వారి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షుడు, కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి పిఆర్టియు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన సీతారాంరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 17) : స్థానిక పోలీస్ స్టేషన్లలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.సీతారాంరెడ్డి ఇటీవల పదోన్నతిపొంది, ఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. శుక్రంవారం ఆమనగల్లు సీఐ బి. ప్రమోద్ కుమార్ తన కార్యాలయంలో స్థానిక ఎస్సైవెంకటేష్ , తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌ల సమక్షంలో పదోన్నతి బ్యాడ్జీ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో ఏ విధంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించారో అదే విధంగా భవిష్యత్తులో కూడా నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మురళిధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 24వ 26వ డివిజన్లో కార్పొరేషన్ మేయర్ పర్యటన

### ★పలు అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభించారు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 17):అల్మాస్ గూడ పలు డివిషన్లో అభివృద్ధి కార్యక్రమలు కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ 24వ డివిజన్ జయశంకర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అదేవిధంగా 26వ డివిజన్ శ్రీ శ్రీ హోమ్స్ కాలనీలో ఓపెన్ జిమ్ స్థానిక కార్పొరేటర్లు ఏనుగు రామ్ రెడ్డి, రామిడి కవితా రామ్ రెడ్డి ప్రజా ప్రతినిధితో కలిసి అతిథులైన కార్పొరేషన్ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం కాలనీలో పర్యటించి కాలనీవాసులతో అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుమలరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తిరుమల కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 17) : మండల పరిదిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పోలే అంజమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతు శుక్రవారం మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలు, స్థానిక మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ 2వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, మాజీ వార్డ్ సభ్యులు పాండురంగయ్య, విష్ణు, చప్పిడి చంద్రయ్య, తోట శ్రీనివాస్, ఎండి జాంగిర్, ఐలయ్య, వెంకటయ్య, శ్రీశైలం, దశరథం, వరికుప్పల ఈదన్న, పైల్వాన్, లచ్చయ్య, జంగయ్య, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులకు ఓటిఎస్ సువర్ణావకాశం

**–డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 17): సింగిల్‌విండోల ద్వారా రుణాలు పొందిన దీర్ఘకాలిక రుణ మొండిబకాయిదారులు ఏకకాల రుణ పరిష్కార పథకం (ఓటిఎస్) ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, డిసిసిబి మేనేజర్ గోపాల్ తెలిపారు. జిల్లా సహకార బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు డిసిసిబి బ్యాంకులు, సహకార సంఘాల సొసైటీలు ద్వారా రుణాలు పొందిన ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమనగల్లు సింగిల్‌విండో కార్యాలయంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సహకార బ్యాంకు పాలకవర్గ సమావేశంలో తీర్మాణం ప్రకారం ఏకకాల రుణ పరిష్కార పథకంకు ఆమోదించడం జరిగిం దన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అనేక మంది రైతులు తమ రుణాలపై వడ్డీ భారం తగ్గించవలసినదిగా కోరడం జరిగిందని ఇందుకుగాను నిరర్థక ఆస్తులను ఎన్‌పిఏ తగ్గించుటకు గాను ఏకకాల రుణ పరిష్కార పథకంను ప్రతి పాధించడం జరిగిందని వారు తెలిపారు. ఏకకాల రుణ పరిష్కారానికి బ్యాంకు ద్వారా 2018 మార్చి 31 నాటికి రుణం తీసుకున్న రుణ గ్రహీతలు దీనికి అర్హులని గంప వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ గోపాల్ ప్రకటించారు. ఈ పథకాన్ని దీర్ఘకాలిక రుణ ఖాతాలు, పీఎంఈజిపి రుణాలకు మాత్రమే వర్తిస్తుందని వారు తెలిపారు. ఈ గడువు ఫిబ్రవరి 15 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని దీర్ఘకాలిక రుణ గ్రహీతలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆమనగల్లు డిసిసిబి పరిధిలోని 4 మండలాలకు చెందిన దీర్ఘకాలిక మొండిబకాయిదారులు ఈ ఓటిఎస్‌ను సద్వినియోగపరచుకొని కొత్తగా మళ్లీ రుణాలు పొందాలని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు దోనాదుల సత్యం, సూపర్‌వైజర్ రాజు, సీఈఓ దేవేందర్, సింగిల్‌విండో సిబ్బంది అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదప్రజలకు తక్కువ ధరలకు నాణ్యతగా పరీక్షలు నిర్వహించాలి : కాంగ్రెస్ సీనిర్ నాయకులు గాదె రేణురెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 17) : గట్టిప్పలపల్లి గ్రామంతో పాటు సమీప గ్రామాల, తాండాలల నిరుపేద ప్రజలకు డయాగ్నోస్టిక్ సెంటర్‌లో నిర్వహించే పరీక్షలను అతి తక్కువ ధరలకు నాణ్యతగా పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణురెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఈశ్వర్ గౌడ్, శేఖర్ ఏర్పాటు చేసిన నూతన మెడికేర్ డయగ్నోస్టిక్ సెంటర్‌ను కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం రేణురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణుడ్డి మాట్లాడుతూ నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ధరలకు పరీక్షలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలందించాలని, పరిసర ప్రాంతాల ప్రజలు డయాగ్నోస్టిక్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రేణురెడ్డి సూచించారు. డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రక్త, మూత్ర, బిపి, షుగర్, థైరాయిడ్, హార్మోన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు ఈశ్వర్‌గౌడ్ శేఖర్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, డేవిడ్, రేణు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శెట్టి రాజశేఖర్, సొప్పరి శీను, బొడ్డే కిషన్, జక్కుల మల్లేష్, ఏదుల రాజు, ఏదుల మచ్చేందర్, శ్యామల కుమార్, వనం శివయ్య, ఇట్టాల రవీందర్ గౌడ్, అశోక్ గౌడ్, పవన్ వాల్మీకి, లక్ష్మయ్య, పాండు, రమేష్ నాయక్, మధు, మాణిక్య రెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ సేవలకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది

## ఎస్.ఐలుగా పదోన్నతిపొందిన ఏఎస్ఐలను సత్కరించి బ్యాడ్జీలు అందజేసిన సి.ఐ ప్రమోద్‌కుమార్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 17):ఆమనగల్లు పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి పోలీస్‌స్టేషన్లలో ఏఎస్ఐలుగా విధులు నిర్వర్తించి ఎస్.ఐలుగా పదోన్నతి పొంది కె. యాదయ్య, బి. సీతారాంరెడ్డిలను శుక్రవారం ఆమనగల్లు, తలకొండపల్లి ఎస్.ఐలు వెంకటేష్, శ్రీకాంత్‌లతో కలిసి ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బోయిని ప్రమోద్‌కుమార్ అభినందించి బ్యాడ్జీలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరిగా తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎస్.ఐలుగా పదోన్నతి పొంది శిక్షణ పూర్తిచేసుకున్న యాదయ్య, సీతారాంరెడ్డిలు గత మూడు దశాబ్దాలుగా పోలీసుశాఖలో అందించిన సేవలకు గుర్తింపే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మురళిధర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు అనుకూలమైన భూములకే రైతు భరోసా : కందుకూర్ ఆర్డీవో ఎన్. జగదీశ్వర్‌రెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 17): ప్రభుత్వం సాగుకు అను కూలమైన భూములకే రైతు భరోసా అందిస్తుందని కందుకూర్ ఆర్డీవో ఎన్. జగదీశ్వర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు భరోసా విచారణ ప్రక్రియ పనితీరును పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో వ్యవసాయేతర భూములను క్షుణ్ణంగా పరిశీలించి గుర్తించి, వాటిని రైతు భరోసా పథకం నుండి నిర్మూలించాలని సూచించారు. ఈనెల 21వ తేదీలోగా వ్యవసాయేతర, సాగుకు అనుకూల భూముల జాబితాను సిద్ధం చేయాలని ఆయన మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సి.హెచ్ లలిత, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఆర్.ఐ చెన్నకేశవులు, సర్వేయర్ రవికుమార్, ఏ.ఈ.ఓలు, తహసిల్దార్, వ్యవసాయ శాఖ



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. మామిడిపల్లి సబ్ స్టేషన్ పరిధి, 11 కేవి రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్, పహాడీ షరీఫ్ 11కేవీ ఫీడర్ నిర్వహణ సందర్భంగా రంగనాయకుల కాలనీ, పహడి షరీఫ్ రాజీవ్ గాంధీ నగర్, ఓమర్ కాలనీ, అజీమ్ కాలనీ, ముదిరాజ్ కాలనీ, హార్డ్ వేర్ పార్క్ 2 పరిధిలో విద్యుత్ లైన్ల సమీపంలో ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం కారణంగా ఉదయం 10:గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు సహకరించాలని కోరారు. విద్యుత్ కి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే 9490153575 నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

# అల్వాల్ ప్రజలకు నూతన ఆరోగ్య కేంద్రం

● మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి..

● **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 17)ః అల్వాల్ ప్రజలకు నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వచ్చింది. జిల్లా అభివృద్ధి, సమన్వయం, మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు, జిహెచ్ఎంసి హాల్, వెంకటాపూర్‌లోని ఆరోగ్య కేంద్రానికి బదులుగా కొత్తగా నిర్మించిన ఈ కేంద్రం ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి సిద్ధమైంది. ఈ సందర్భంగా డా. టి. రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మాట్లాడుతూ, ఈ నూతన కేంద్రంలో అధునాతన సదుపాయాలతో సహా రక్త పరీక్షలు, బిపి చెక్‌లు, మధుమేహం పరీక్షలు, టీకాలు, ప్రసూతి సేవలు వంటి వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నాం. ఈ కేంద్రం పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, మరియు సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి హాల్‌లో ఉన్న కేంద్రానికి రోడ్డు సమస్యలు, స్థలాభావం వంటి ఇబ్బందులు ఉండడంతో ప్రజలు తగిన వైద్య సేవలను పొందలేకపోయారు. ఈ కారణంగా కొత్త భవనంలో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ప్రతిరోజూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, టీకాలు, ప్రసూతి సేవలు, రక్త పరీక్షలు, బిపి, మధుమేహం చెక్‌లు ఉచితంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.



వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మీ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఈ సదుపాయాలను వినియోగించుకోండి. మెరుగైన వైద్య సేవల కోసం మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని డా. రఘునాథ స్వామి ప్రజలను కోరారు. ఈ కొత్త ఆరోగ్య కేంద్రం అల్వాల్ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ఆశాభావం వ్యక్తం చేసింది.

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 17)ః నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కేరేళ్ళి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక ప్రజాధరణ పొందుతుందని అన్నారు. సూర్య దినపత్రిక మున్ముందు ప్రజలకు ఎంతో చేరువగా కావాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ సంతోష్ కుమార్, వికారాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాజు గుప్తా, మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు దేవేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సిములు, మాజి సర్పంచ్ లు వెంకట్ రామ్ రెడ్డి, చంద్రమౌళి, మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి కేరెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంకలి లాలయ్య, నాయ



సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్.

కులు సత్యం, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, నాగరాజు, గిరి, మహేష్, శశాంక్, ఆమెర్, నర్సింహా, శ్రీశైలం, మహేష్, ఎబ్బనూర్ అంజి, వెంకట్ ,రాజు, అశోక్, పురుషోత్తం, లక్ష్మణ్, ముజ్జు, భీమయ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కుసంస్కారి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

● మేడ్చల్ బీజేపి ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 17)ః మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం విచ్చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ప్రశ్నించిన బీజేపి సీనియర్ నాయకుడు పాతూరి సుధాకర్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. ఈ విషయంపై సీనియర్ నాయకులు మురళీధర్ గుప్తా, జల్లి శైలజ, యువనాయకులు రాగం అర్జున్, వంశీ విజయ్ తదితరులతో కలిసి బీజేపి ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మల్లారెడ్డి గత దశాబ్దాల్లో పేదల విద్యా వైద్య రంగాలపై దోపిడీ చేశారని, ఎంపీగా, ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. మౌలిక సదుపాయాలు లేని ప్రభుత్వ ఆసుపత్రి, డిగ్రీ కళాశాల కోసం ప్రజలు గోడు వెళ్లబోసుకుంటున్నా మల్లారెడ్డి విఫలమయ్యారని అన్నారు. సుధాకర్ రెడ్డి లాంటి



ప్రజా నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మల్లారెడ్డి స్థాయిని చూపిస్తుందని, ఇకపై ఇటువంటి ప్రవర్తనను సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ సుధాకర్ రెడ్డి కి పూర్తిగా మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివాదం మేడ్చల్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# జేకేఏ జాతీయ అంతర్జాతీయ కరాటే పోటీలలో జిల్లా నుండి 31 మంది క్రీడాకారులు పాల్గొనడం గర్వకారణం

● జేకేఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్



కరాటే క్రీడాకారులకు అభినందనలు తెలిపిన గుగులోత్ గోవింద్ నాయక్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 17) : నగరంలో జరుగు జాతీయ అంతర్జాతీయ కరాటే పోటీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జేకేఏ స్పోర్ట్స్ కరాటే అకాడమీ నుండి పెద్ద ఎత్తున కరాటే క్రీడాకారులు పాల్గొననుండం ఆనందించదగిన విషయమని కరాటే మాస్టర్ తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడల ఈ మేరకు విలేకర్లతో మాట్లాడుతూ నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుండి 22 వరకు జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రాపోలు సుదర్శన్, ఆర్గనైజర్ దయానంద్ కుమార్‌ల ఆధ్వర్యంలో జేకేఏ అంతర్జాతీయ ఇన్విటేషన్ టోర్నమెంట్, 42వ జేకేఏ జాతీయ కరాటే చాంపియన్షిప్, 17వ జేకేఏ జాతీయ క్యూ లెవెల్ టోర్నమెంట్, 11వ వెటీరియన్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లు ఒకే వేదికపై జరగడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. ఈ టోర్నమెంట్‌లలో దేశ వ్యాప్తంగా 1100 మంది కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిధులుగా జపాన్ హెడ్ క్యాటర్స్ టాప్ మోస్ట్ మాస్టర్స్ ఇముర టేకునూని షిహాన్, తనియమ తకుయ షిహాన్, హిరాయమ యూకో షిహాన్, హీరోస్ హికారు సెన్సై, ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ షిహాన్ ఆనంద్ రత్న పాల్గొంటారని, ఇలాంటి అంతర్జాతీయ, జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి 31 మంది కరాటే క్రీడాకారులు పాల్గొనడం గర్వంగా ఉందని, విద్యార్థులు ఇ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ సత్తా చాటాలని సూచించారు. అనంతరం కరాటే క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు నూనే నాగరాజు, ఎం.సాయి కిరణ్, ఎస్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా బక్కని కుమార్ మాదిగ... ప్రధాన కార్యదర్శిగా కర్రె గణేష్ మాదిగ ఎన్నిక



బక్కని కుమార్ మాదిగ



కర్రె గణేష్ మాదిగ

కీసర, మేజర్ న్యూస్ : కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కర్రె గణేష్ మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కీసర మండల పరిధిలోని చిర్యాల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వచ్చే నెల ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నగరంలో నిర్వహించ తలపెట్టిన మాదిగల ఆత్మగౌరవ సభ లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమంను విజయవంతంకై తమ శక్తివంచన కృషిచేస్తామని నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు పేర్కొన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా నాయకత్వంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి

● జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసిన ఎంజిఎన్ఆర్ఈజిఏ ఉద్యోగులు



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 17)ః మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులకు గత కొంతకాలం నుండి వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయని, ఇంకా రెండు నెలల జీతం పెండింగ్లో ఉందని, పెండింగ్ వేతనాలు త్వరగా విడుదల చేయాలని కోరుతూ ఎస్.ఆర్.డి.ఎస్(ఎంజిఎన్ఆర్ఈజీఏ) జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ బి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. వేతనము లేకుండా జీవనం గడపడం చాలా కష్టంగా మారిందని, ఉద్యోగులమంతా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ పిల్లల పాఠశాలల ఫీజులు, వంట సామాన్లు, ఇంటి అద్దె, నెలసరి ఈఎంఐలు, ఇతరత్రా కట్టలేక ఇబ్బందుల పాలవుతున్నామన్నారు. కనీసం ఆఫీసుకు వెళ్లడానికి పెట్రోల్ చార్జీలు, ఆటో చార్జీలు లేని పరిస్థితి నెలకొంది. పండుగలు కూడా సంతోషంగా జరుపుకోలేని పరిస్థితి. సెలవు దినాలలో ఇచ్చిన టార్గెట్లు కూడా పూర్తి చేయడం జరిగింది. ఇంకా కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నాము కానీ జీతాలు ఇవ్వలేని తాము ఉద్యోగం చేసే పరిస్థితుల్లో లేమని, కావున పెండింగ్లో ఉన్న అడ్మిన్ బిల్లులు కూడా విడుదల చేయాలని కోరారు. ఎందుకు సంబంధించి పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినప్పటికీ వేతనాలు విడుదల కాలేదని వాపోయారు. కావున మా తీవ్ర ఆవేదనను దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న జీతాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు.

# శివదీక్ష చేపట్టిన భక్తులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 17)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మల్లికార్జున సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శివ భక్తులు శివ దీక్ష చేపట్టారు. 41 రోజులపాటు నియమ నిష్టాలతో శివదీక్ష చేపట్టి ఇరుముడులతో శ్రీశైలానికి బయలుదేరుతారు. శివ దీక్ష చేపట్టిన స్వాములలో మోత్కూరి చెన్నయ్య, ఐలగారి కృష్ణయ్య, ముకుంద, గోపి, వెంకటేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



సర్వేను పరిశీలిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 17): సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎబ్బనూరు గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి సర్వేను అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్ డి ఓ వాసు చంద్రతో కలిసి గ్రామంలో ఆహార భద్రత కార్డుల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సర్వేను జాగ్రత్తగా చేయాలని ఆయన తెలిపారు. అర్హత పొందిన వారందరికీ ఆహార భద్రత కార్డులను అందించాలని ఆయన అన్నారు.తహసిల్దార్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారులకు పథకాలు అందేలా చూడాలన్నారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి కేరెల్లి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం




మున్నూరు సోమవారం గ్రామంలో గేదెకు గర్భనిర్ధారణ పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 17):
శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి కేరెల్లి ఆధ్వర్యంలో మండలంలోని ఎబ్బనూర్,మున్నూర్ సోమారం గ్రామాలలో శుక్రవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పశువులలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన వాటికి రైతు లకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు పశువులకు నట్టలు లేకుండా మందులు వాడాలన్నారు. మున్నూరు సోమారం గ్రామంలో 799 పశువులకు వైద్యం చేయగా, ఎబ్బనూరు గ్రామంలో మొత్తం కేసులు 415 రైతులు 50 మంది ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సంస్థల జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ సింగ్ ఠాగూర్,విశ్రాంత పశు వైద్యులు డాక్టర్ పున్నయ్య, పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ స్వేత, వారి సిబ్బంది, నాగసమందర్ పశువైద్యశాల డాక్టర్ బాబ్జి ,వారి సిబ్బంది,శ్రీ సత్యసాయి సేవా సమితి, కేరెల్లి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సేవాదళ్ సభ్యులు బాలరాజు, కార్తిక్, గోవింద రావు వెంకటరెడ్డి, నర్సింలు, నరసింహులు, వంశీధర్ రెడ్డి,రామ్ రెడ్డి, నవరతన్ రెడ్డి, రితివిక్ రెడ్డి, వశికర్ రెడ్డి, శశి వర్ధన్ రెడ్డి ,సందీప్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## చేసిన మాజీ సర్పంచ్ టి.అనంతయ్య



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 17): దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామంలోని కుర్వ సుగుణమ్మ గత కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొని కోలుకోవడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ ఎఫ్ దరఖాస్తు చేయడం జరిగింది. సిఎంఆర్ ఎఫ్ క్రింద మంజూరైన రూ.39000 వేయిల చెక్కును సుగుణమ్మ భర్త అయినా కె. శ్రీనివాస్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులందరి సమక్షంలో మాజీ సర్పంచ్ టీ. అనంతయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. కృష్ణ, ఎం.నర్సింలు, హనుమంత్ రెడ్డి, శంకర్, గోపాల్, వెంకటయ్య, మేకల శ్రీనివాస్, తలారి మొగులయ్య , అంజిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 17): స్వగ్రా మం దోమ మండలప రిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చిన్నమ్మ తమ్మన్నశోభ దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు...

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 17):11కేవి ధరణి ఫీడర్, కనరానగర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల మరమత్తుల కారణంగా 33/11 కేవి పీఅండ్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12.00 గంటల నుంచి 1.30 వరకు భరత్ పురికాలనీ,బుద్దానగర్,వరంగల్ హైవేలో పీఅండ్ కాలని కరెంట్ నిలిపి వేయబడుతుందని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవి ఎన్ఐఎన్ ఫీడర్ చెట్ల కొమ్మల తొలగింపు, మరమత్తుల కారణంగా 33/11 కేవి పిఅండ్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2.00 గంటలనుండి సాయత్రం 3.00 గంటలవరకు పిఅండ్ కాలనీ,బుద్దానగర్, మల్లికార్జున నగర్ కాలనీల్లో కరెంటు నిలిపి వేయబడుతుందని ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

# మాదిగల ఆత్మగౌరవం....లక్ష డప్పులు, వేల గొంతుల సమ్మేళనం

● జనవరి 27వ తారీఖున మేడ్చల్ జిల్లా లక్ష డప్పులు వెయ్యి గొంతులు సన్నాహక సమావేశం విజయవంతం చెయ్యండి - పంగ ప్రణయ్ మాదిగ



కీసర,మేజర్ న్యూస్:ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగే వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో మాదిగల ఆత్మగౌరవమని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ పేర్కొన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 27న సన్నాహక డప్పుల ప్రదర్శనకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతంకై శుక్రవారం కీసర మండల ముఖ్య నాయకుల సమావేశం చిర్యాల్ లో జరిగింది. ఈమేరకు సమావేశంకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ హాజరై మాట్లాడుతూ 27 తారీకు జరగబోయే సన్నాహక డప్పుల ప్రదర్శనకు మండలంలో ఉన్న గ్రామాల నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఘట్కేసర్ కేంద్రానికి రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భాగంగా నూతన కీసర మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.

**కీసర మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నియామకం...**

కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బక్కని కుమార్ మాదిగ
ప్రధాన కార్యదర్శి : కర్రె గణేష్ మాదిగ
ఉపాధ్యక్షులు :- తుడుం శ్రీనివాస్ మాదిగ , కంచమీది సంతోష్ మాదిగ
కార్యదర్శులుగా దాయర శ్రీనివాస్ మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, మంచాల సంజీవ మాదిగ, బొడ లింగయ్య మాదిగ.
అధికార ప్రతినిధులుగా గంగి ఆంజనేయులు మాదిగ, తాళ్ల కిరణ్ మాదిగ , కిష్టిగారి రవి మాదిగ, శీలం మల్లేష్ మాదిగ, తుడుం శంకర్ మాదిగ ,కార్యవర్గ సభ్యులుగా మొరుగు శ్రీకాంత్ మాదిగ, పాదుగొళ్ళ రవి మాదిగ, బండారి శేఖర్ మాదిగ, నత్తి భూపాల్ మాదిగ, కానుకుంట్ల శ్యామ్ మాదిగ, సందని ప్రవీణ్ కుమార్ మాదిగ, మొరుగు దశరథ మాదిగ, చినింగిని నర్సింహా మాదిగ, మలగల శ్రీనివాస్ మాదిగ, పుంధ్రు శివరాజ్ మాదిగలను ఎన్నుకున్నారు.

సమావేశంలో కీసర మండల మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంగారిగాళ్ల శంకర్ మాదిగ, బుడిగే జగన్ మాదిగ, మంచాల రాజలింగం మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, రామారం రమేష్ మాదిగ,మంకి రాజు మాదిగ, మల్లేష్ మాదిగ, స్వామి మాదిగలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నర్సింలు యాదవ్



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 17):
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నరసింహులు యాదవ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగుతాయన్నారు. గ్రామంలో కొనసాగే అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్తులు ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గుప్తా, లక్ష్మయ్య గౌడ్, చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఏ నర్సింలు యాదవ్, రమేష్, సి అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

● మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 17): సీఎంరిలీఫ్ఫండ్నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన ముసలి అనంతయ్యకు మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావుతో కలిసి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకుసీఎంరిలీఫ్ఫండ్ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శర్ఫుద్దీన్, గ్రామ యూత్ అధ్యక్షులు సోమలింగం, సోషల్ మీడియా ఇన్చార్జి భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణయ్య, రాములు, ఉప్పరి చెన్నయ్య, దాసరి అంజి, పులింగ వెంకటేష్, కాకి శివ, భీమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్, జనవరి 17 (మేజర్న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కార్తీక్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ అర్జున్కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్ మండలంలోని కొడంగల్, పెద్దనందిగామ, టేకుల్కోడ్, రావుల్పల్లి విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.